e ESHAGNA
ఛానల్‌కి సంబంధించిన Pvt Ltd ( Broadcasting ), MSME , Trademark , Food License (Fssai) , ISI License , RNI , Trust (12A-80G), రిజిస్ట్రేషన్ చేయబడును
RTMP సర్వర్ KEY, E పేపర్ వెబ్సైట్, న్యూస్ వెబ్సైట్ చేయబడును.

Registered No : APTEL/25/A1201

# గాయత్రి వార్తలు

జాతీయ తెలుగు దిన పత్రిక

విలేకరులు కావలెను
గాయత్రి వార్తలు జాతీయ తెలుగు దినపత్రికలో ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలలోని అన్ని నియోజకవర్గ, మండల కేంద్రాలలో పనిచేయుటకు ఆసక్తి గల విలేకరులు కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
యం. నాగేశ్వర రావు
ఎడిటర్ గాయత్రి వార్తలు
సెల్ : 73860 45673

PUBLISHED FROM : DELHI - MAHARASHTRA - ANDHRA PRADESH - TELANGANA - KARNATAKA - TAMILANADU - GOA - LOCKNOW - EDITOR : M. NAGESWARARAO

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్ మంగళవారం 17-03-2026 సంపుటి : 1 సంచిక :269 ఎడిటర్ : యం నాగేశ్వరరావు పేజీలు : 4 వెల రు : 2/-

# పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగుజాతి గుర్తుంచుకోవాలి



- అమరజీవి పొట్టి శ్రీరాములు 58 రోజుల పాటు కఠోర దీక్ష చేశారని.. ఆత్మార్పణతో రాష్ట్రాన్ని సాధించి పెట్టారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు.
- రాజధాని అమరావతి పరిధిలోని శాఖమూరు వద్ద 58 అడుగుల పొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహాన్ని సీఎం ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.
- భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం తొలి అడుగు వేసిన వ్యక్తి: పవన్ కల్యాణ్
- స్వార్థంలేని పోరాటం చేసిన వ్యక్తి: నారా లోకేశ్

"పొట్టి శ్రీరాములు ఎన్నో సామాజిక ఉద్యమాల్లో భాగస్వాములయ్యారు. మహాత్మా గాంధీ నాయకత్వంలో ఆయన పనిచేశారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించాం. దీని నిర్మాణానికి 26 టన్నుల కాంస్యం, 42 టన్నుల ఐరన్ స్ట్రక్చర్ వినియోగించారు. రాజధానిలో అమరజీవి విగ్రహం నిర్మాణం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని తెలుగుజాతి గుర్తుపెట్టుకోవాలి" అని చంద్రబాబు అన్నారు.గత పాలకులు 3 రాజధానుల పేరిట అసలు రాజధానే లేకుండా చేశారని చంద్రబాబు విమర్శించారు. "రాజధాని ప్రాంతాన్ని శ్మశానం, ఎడారి అంటూ ఎన్నో రకాలుగా అసత్యాలు ప్రచారం చేశారు. రాజధాని నిర్మాణంలో రైతులను భాగస్వాములను చేయాలని ఆలోచించా. రైతులు స్వచ్ఛందంగా ముందుకొచ్చి 33 వేల ఎకరాలు ఇచ్చారు. గత ప్రభుత్వ పాలనలో విధ్వంసం జరిగింది.. బ్రాండ్ నష్టపోయింది. రాష్ట్ర పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పాటు చేశాం. సమస్యలు వచ్చినప్పుడు బాధపడితే నష్టపోతాం.. సరైన నిర్ణయం తీసుకుని ముందుకెళ్తే అనుకున్నది సాధిస్తాం. కష్టకాలంలో సమష్టిగా పనిచేయగలిగితేనే మెరుగైన ఫలితాలు వస్తాయి. గోదావరి పుష్కరాలకు ముందే పోలవరాన్ని జాతికి అంకితం చేస్తాం "అని చంద్రబాబు అన్నారు.పొట్టి శ్రీరాములు 58 రోజుల దీక్షకు గుర్తుగా 58 అడుగుల విగ్రహం ఏర్పాటైందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన త్యాగానికి గుర్తుగా జల్‌జీవన్ మిషన్ పనులకు 'అమరజీవి జలధార' పేరు పెట్టినట్లు గుర్తు చేశారు. భాషా ప్రయుక్త రాష్ట్రం ఏర్పాటు కోసం తొలి అడుగు వేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.స్వార్థం లేని పోరాటం చేసిన గొప్ప వ్యక్తి పొట్టి శ్రీరాములు అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ' నా దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే.. రోడ్డుపైనే చేస్తానని అమరజీవి ప్రకటించారు' అని అన్నారు.

# మోగిన నగారా

**4 రాష్ట్రాలు, 1 కేంద్రపాలిత ప్రాంతంలో పోలింగ్ తేదీలను ప్రకటించిన ఈసీ**

- మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు
- 30న గెజిట్ నోటిఫికేషన్ విడుదల


GYANESH KUMAR
CHIEF ELECTION COMMISSIONER

దేశంలో మళ్లీ ఎన్నికల హడావుడి మొదలుకానుంది. బంగాల్, కేరళ, తమిళనాడు, అసోం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల తేదీలను భారత ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ మేరకు కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్కుమార్, కమిషనర్లు సుఖ్బీర్ సింగ్ సంధూ, వివేక్ జోషీలు ఆదివారం సాయంత్రం మీడియా సమావేశం ఏర్పాటు చేసి షెడ్యూల్ అనౌన్స్ చేశారు. తమిళనాడు (234), పశ్చిమ బెంగాల్ (294), కేరళ (140), అస్సాం (126)తోపాటు పుదుచ్చేరి (30) రాష్ట్రాల్లో మొత్తంగా 824 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి.

# ఘనంగా మహిళల హాకీ వరల్డ్ పోటీలు



తెలంగాణ క్రీడా రంగానికి అంతర్జాతీయ గుర్తింపు తీసుకొచ్చిన క్రీడా వేడుక ప్రపంచ కప్ అర్హత కోసం పోటీ్న 8న ప్రారంభోత్సవానికి విచ్చేసిన సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, దేశ క్రీడా రంగానికి కేంద్ర బిందువుగా తెలంగాణ ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. దశాబ్దాల క్రితమే ఆఫ్రో-ఏషియన్ గేమ్స్‌కు ఆతిథ్యమిచ్చిన ఘనత హైదరాబాద్‌కు ఉందని, భవిష్యత్తులో ఒలింపిక్స్‌కు కూడా వేదికగా మార్చాలని ఆకాంక్షించారు. ఒలింపిక్స్‌లోని ప్రతి క్రీడలో పతకాలు దక్కేలా తెలంగాణ క్రీడాకారులను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు.

## పుట్టా మహేశ పై చర్యలకు చంద్రబాబు సిద్ధం



- డ్రగ్స్ కేసు ఆరోపణలపై పార్టీ అధిష్టానం సీరియస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని పుట్టా మహేశ్కు ఆదేశం
- వివరణ కోరుతూ నోటీసులు ఇవ్వాలని పల్లా శ్రీనివాస్ కు చంద్రబాబు సూచన

డ్రగ్స్ కేసులో తన పేరు వినిపించిన నేపథ్యంలో పుట్టా మహేశ్పై వచ్చిన ఆరోపణలను తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీరియస్గా తీసుకున్నారు.

## నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు



ప్రముఖ రచయిత, 'నాగేటి సాల్లళ్ల నా తెలంగాణ' అంటూ తెలంగాణ ఆత్మను పలకరించిన అక్షర యోధుడు నందిని సిధారెడ్డిని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించింది. ఆయన రాసిన అనిమేష కవితా సంపుటికి ఈ పురస్కారం లభించింది.

# పోలవరం ప్రాజెక్టుకు అడ్వాన్స్

**విడుదల చేసిన నిధులు రూ.1508 కోట్లు**
**ఏపీ వినతికి స్పందించిన కేంద్రం**



ఆంధ్రప్రదేశ్కు జీవనాడిగా భావిస్తున్న పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు కీలక చర్యలు చేపట్టింది. దీర్ఘకాలంగా నిలిచిపోయిన పనులను తిరిగి ప్రారంభించడం,సాంకేతిక సమస్యలను పరిష్కరించడం, కేంద్రంతో సమన్వయం పెంచడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ప్రాజెక్టు పురోగతిపై సమీకలు తరచుగా నిర్వహించారు.

# బాధ్యతాయుత నాయకత్వానికి సిద్ధం

- విమర్శలను ఫీడ్ బ్యాక్ గా స్వీకరిస్తానన్న మంత్రి
- పిల్లలకు నాణ్యమైన
- ఆహారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రజల ఆశయాలకు మంత్రి నారా లోకేష్



రాజకీయాల్లో వచ్చే విమర్శలను ఫీడ్బ్యాక్గా స్వీకరిస్తూ ప్రజలకు మెరుగైన పాలన అందించడమే తమ లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. బాధ్యతాయుత నాయకత్వం అంటే ప్రజల సమస్యలను వినడం, వాటికి సరైన పరిష్కారాలు చూపడం అని ఆయన అన్నారు.

# జూన్ 3,4,5 తేదీల్లో రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

**– అన్ని పంటలకు కనీసం మద్దతు ధరలు అమలు చేయాలి.**
**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ప్రభాకర్ రెడ్డి.**




గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

జూన్ 3,4,5 తేదీల్లో ఏలూరులో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర 23వ మహాసభలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి చెప్పారు. సోమవారం ఏలూరు, పవర్ పేట, అన్నే భవనంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులు వి.కృష్ణయ్య,కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఏలూరులో నిర్వహిస్తున్న రాష్ట్ర మహాసభల సందర్భంగా జూన్ 3న వేలాది మంది రైతాంగంతో భారీ రైతు ప్రదర్శన, బహిరంగ సభ, మూడు రోజులపాటు 500 మంది రైతు ప్రతినిధులతో ప్రతినిధుల సభ ఉంటాయని చెప్పారు. మహాసభల సందర్భంగా రాష్ట్రవ్యాప్త ప్రచారంతోపాటు జిల్లాలో అన్ని పంటల రైతుల సమస్యలపై, సాగునీటి ప్రాజెక్టులు, ఇతర రైతాంగ సమస్యలపై సదస్సులు, సెమినార్ లు నిర్వహిస్తామని చెప్పారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రచార జాతా కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. రైతు ఉద్యమాల కేంద్రంగా ఉన్న ఏలూరులో నిర్వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అమెరికా సామ్రాజ్యవాదం సాగిస్తున్న యుద్ధం ఫలితంగా ఎగుమతులు నిలిచిపోయి రాష్ట్రంలోని వివిధ పంటల రైతులు నష్టపోతున్నారని ఆందోళన చేశారు. యుద్ధం సాకు చూపి వ్యాపారులు వివిధ పంటల ధరలు తగ్గించి వేస్తున్నారని చెప్పారు. ఆక్వా,మామిడి, మొక్కజొన్న, కోకో, పొగాకు, అరటి తదితర పంటల రైతులు నష్టపోతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని విమర్శించారు. ధరల స్థిరీకరణ నిధి పథకం వర్తింపజేసి అన్ని పంటలకు కనీస మద్దతు ధరలు కల్పించాలని డిమాండ్ చేశారు. వివిధ పరిశ్రమలు, పారిశ్రామిక కారిడార్లు, జాతీయ రహదారులు, ఇంకా అనేక రూపాలలో రాష్ట్రంలో లక్షలాది ఎకరాల రైతుల భూములను ప్రభుత్వం బలవంతంగా లాక్కుంటున్నదని, 2013 భూ సేకరణ చట్టానికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నదని విమర్శించారు. బలవంతపు భూసేకరణ ఆపాలని డిమాండ్ చేశారు. రైతాంగ సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పెద్ద ఎత్తున ఆందోళన, పోరాట కార్యక్రమాలు చేపడుతున్నామని వివరించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించాలని కోరారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పనులు వెంటనే ప్రారంభించాలని, భూములు కోల్పోతున్న రైతాంగానికి న్యాయమైన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రీన్ ఫీల్డ్ హైవేకు సర్వీస్ రోడ్లు నిర్మాణం చేయాలన్నారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ఆగిరిపల్లి మండలంలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయమైన పరిహారం ఇచ్చేలా ముందస్తుగా రైతులతో చర్చలు జరిపి ప్రైవేట్ మార్కెట్ విలువ ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకటకృష్ణారావు, జిల్లా ఉపాధ్యక్షులు సిరి బత్తుల సీతారామయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు గుండపనేని సురేష్, గుర్రం రాంబాబు, వెలగలేటి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పొట్టి శ్రీరాములు 125వ జయంతి

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిసందర్భంగా ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం లో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన జీవితాన్ని స్మరించు కోవడం అంటే కేవలం చరిత్రను గుర్తుచేసుకోవడం మాత్రమే కాదని నేటి సమాజానికి అవసరమైన విలువలను గుర్తు చేసు కోవడం కూడా అని జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగంతో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు నేటి తరాలకు శాశ్వత స్ఫూర్తి అని భాషా స్వాభిమానం కోసం ప్రాణత్యాగం చేసిన మహోన్నతుడు ప్రజా స్వామ్య పోరాటాలకు మార్గదర్శకుడని కొనియాడారు.అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజుల నిరాహార దీక్ష చేసి చరిత్ర సృష్టించిన మహనీయుడని,సమాజంలో మార్పు కోసం తన ప్రాణాలను సైతం త్యాగం చేయగల ధైర్యం కలిగిన మహనీయులు అరుదుగా పుడతారని,అలాంటి మహనీయులలో పొట్టి శ్రీరాములు ఒకరిని అన్నారు.



ఆయన జీవితం త్యాగం, అంకితభావం, సామాజిక న్యాయం కోసం సాగిన ఒక మహోన్నత ప్రయాణమని,భాషా ఆధారంగా రాష్ట్రాల ఏర్పాటు కు తన ప్రాణాలను అర్పించిన మహనీయు డిగా ఆయన భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోయారని తెలిపారు. స్వాతంత్ర్య ఉద్యమంలో పాత్ర 1901 మార్చి 16న జన్మించిన పొట్టి శ్రీరాములు, మద్రాసు రాష్ట్రం లో తెలుగు ప్రజలు రాజకీయంగా, పరిపాలనా పరంగా నష్టపోతున్నారని ఆయన భావించారు.తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం అవసరమని నమ్మిన ఆయన 1952లో నిరాహార దీక్ష ప్రారంభించారు.దాదాపు 58 రోజులపాటు కొనసాగిన ఈ నిరాహార దీక్ష చివరకు 1952 డిసెంబర్ 15న ఆయన అమరత్వాన్ని పొందారు.దాని ఫలితం గానే 1953లో ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్ర రావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా , ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు , ఆర్ ఐ పవన్ కుమార్ ,పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ వో షేక్ మస్తాన్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాలకు వెళ్లనున్న శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రచార రథం

**– ఆలయ చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్**

శ్రీకాళహస్తి, మార్చి-16, గాయత్రి వార్తలు : రిపోర్టర్ : మునిరత్నం

శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ప్రచార రథాన్ని నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలకు పంపించేలా చర్యలు తీసుకుంటున్నామని దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. నియోజకవర్గంలోని మొత్తం 135 గ్రామ పంచాయతీల్లో ఈ ప్రచార రథం తిరుగుతూ ఆలయ ప్రాశస్త్యాన్ని ప్రజలకు తెలియజేస్తుందని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రచార రథం ద్వారా ఆలయంలో జరుగుతున్న వివిధ పూజలు, సేవలు, ఉత్సవాల వివరాలను భక్తులకు తెలియజేయడంతో పాటు దేవస్థానం కల్పిస్తున్న సదుపాయాల గురించి కూడా అవగాహన కల్పిస్తామని చెప్పారు. అలాగే పూజా టిక్కెట్ల వివరాలు, భక్తులకు అందిస్తున్న సౌకర్యాలపై కూడా సమాచారం అందించబడుతుందని తెలిపారు.ఇప్పటికే కొత్త ఈఓ బీకే వెంకటేశులు దేవస్థానం అద్దె గదుల్లో బస చేసే భక్తులకు అన్నప్రసాదం అందించేలా తీసుకున్న చర్యలు అభినందనీయమని చైర్మన్ పేర్కొన్నారు. అలాగే భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సులను ఇకపై ఆర్టీసీ బస్టాండ్ నుంచి దేవస్థానం వరకు నడిపేలా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. చైర్మన్ ఛాంబర్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంపై వస్తున్న విమర్శలను కూడా ఆయన ఖండించారు. సీసీ కెమెరాలు తన హయాంలో కొత్తగా ఏర్పాటు చేసినవి కాదని, గతంలో కూడా చైర్మన్‌లు ఏర్పాటు చేసుకున్నారని గుర్తుచేశారు. సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఆలయంలో జరిగే అవినీతి, అక్రమాలను అడ్డుకోవడం సులభమవుతుందని అన్నారు. కొందరు అక్రమార్కులు ఈ చర్యను జీర్ణించుకోలేక అనవసర ఆరోపణలు చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ స్వామి వారి సేవలో భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చైర్మన్ స్పష్టం చేశారు. ట్రస్ట్ బోర్డు సమావేశంలో నిర్ణయం



తీసుకుని ప్రచార రథాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి ఒక్కో రోజు ఒక గ్రామం చొప్పున పంపేలా అనుమతి తీసుకుంటామని ఆయన తెలిపారు.

# అమరవీరులు పొట్టి శ్రీరాములు

**– మున్సిపల్ అదనపు కమిషనర్ శ్రీనివాసరావు**

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా సోమవారం ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ డి. శ్రీనివాసరావు,మేనేజర్ సిహెచ్.వి.వి.ఎన్. మూర్తి, రెవెన్యూ అధికారులు, సెక్షన్ సూపరింటెండెంట్లు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పుష్పాలు సమర్పించి, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన త్యాగాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు చేసిన నిరాహార దీక్ష, త్యాగం భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# షర్మిల కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

శ్రీకాళహస్తి, మార్చి-16, గాయత్రి వార్తలు: రిపోర్టర్: మునిరత్నం





శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన మైనార్టీ మహిళా నాయకురాలు షర్మిల తాగూర్ కుటుంబంలో ఇటీవల చోటుచేసుకున్న విషాద ఘటన పట్ల మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. షర్మిల తాగూర్ కుటుంబ సభ్యులు షేక్ ఫాతిమా, షేక్ మలాన్ అనారోగ్యంతో ఆకస్మికంగా మృతి చెందడం బాధాకరమని ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నేడు వారి నివాసానికి వెళ్లిన బియ్యపు మధుసూదన్ రెడ్డి, మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అలాగే వ్యక్తిగతంగా తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా, మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ పఠాన్ ఫరీద్, సాగిరాభి, యువజన విభాగం అధ్యక్షుడు శ్రీవారి సురేష్, జూమ్లేష, ఫజల్, గఫూర్, ఆరిఫ్, పట్టణ యువత అధ్యక్షుడు మునికృష్ణారెడ్డి, అమ్మపాలెం సిరాజ్, జిలాని, అస్లాం, ఫిరోజ్, గౌస్ బాషా, షఫీ, కరిముల్లా, రసూల్, గిరి, చింత రాజేంద్ర, మురళి, నాగరాజు, రవి, నారాయణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకి హామీ






శ్రీకాళహస్తి, మార్చి16, గాయత్రి వార్తలు: రిపోర్టర్: మునిరత్నం

శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు గారి 125వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బొజ్జల సుధీర్ రెడ్డి, పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గారు, తెలుగు జాతి కోసం చేసిన అపూర్వ సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆశయాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలవాలనే సదుద్దేశంతో కీలక నిర్ణయాన్ని ప్రకటించారు. అదేమిటంటే వచ్చే ఏడాది పొట్టి శ్రీరాములు గారి జయంతి నాటికి శ్రీకాళహస్తిలో ఆయన విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వెల్లడించారు. తెలుగు వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుని ఆశయాల సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం అంతటా పొట్టి శ్రీరాములు గారి సేవలు, త్యాగస్ఫూర్తిని స్మరించుకుంటూ నేతలు ఆయనకు ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి తో పాటు మున్సిపల్ కమిషనర్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములు ఎప్పటికీ చిరస్మరణీయులే...





గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఆంధ్రరాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు ఆంధ్రులకు ఎప్పటికీ చిరస్మరణీయులని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. పెదవేగి లో సోమవారం జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలలో స్థానిక ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న గొప్ప యోధుడు అన్నారు. ఆంధ్రులు చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించేందుకు 58 రోజులు పాటు ఆమరణ నిరాహార దీక్షచేసి ప్రాణ త్యాగానికి పూనుకుని అమరజీవి అయిన పొట్టి శ్రీరాములు మనందరికీ మార్గదర్శకులు అన్నారు ఎమ్మెల్యే మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకోసం కృషిచేసి, ఆంధ్ర రాష్ట్ర అవతరణకు తన ప్రాణాలను అర్పించిన శ్రీ పొట్టి శ్రీరాములు జీవితాన్ని నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలు గుర్తుంచుకోవాలన్నారు. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ స్మరించుకునేలా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిలో ఆరున్నర ఎకరాల్లో 58 అడుగుల భారీ కాంస్య విగ్రహం, స్మృతి వనంను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి ప్రతి సంవత్సరం మార్చి , 16వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ అధికారికంగా నిర్వహిస్తున్నదన్నారు. కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్ పర్సన్ ఘంటసాల వెంకటలక్ష్మి, దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గారపాటి రామసీత, పెదవేగి సొసైటీ అధ్యక్షులు తాతా సత్యనారాయణ, సర్పంచ్ తాతా శ్రీరామమూర్తి, , ప్రముఖులు బొప్పన సుధాకర్, ఈడుపుగంటి అనిల్ కుమార్, తహసీల్దార్, ఎంపిడిఓ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహదేవ్ మొబైల్స్ పై విజిలెన్స్ అధికారుల దాడులు



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఏలూరు నగరంలోని మొబైల్ యాక్సెసరీస్ దుకాణాలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు మరోసారి పంజా విసిరారు. సోమవారం నగరంలోని ఆర్.ఆర్. పేటలో ఉన్న 'మహదేవ్ మొబైల్స్' దుకాణంలో అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ (డూప్లికేట్) మొబైల్ యాక్సెసరీలను అసలు సిసలైనవిగా నమ్మిస్తూ విక్రయిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఈ దాడులు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా దుకాణంలోని సెల్ ఫోన్ విడిభాగాలు, యాక్సెసరీస్ స్టాక్‌ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. విక్రయాలకు సంబంధించిన బిల్లులు, స్టాక్ రిజిస్టర్లు, ఒరిజినల్ సామాగ్రికి సంబంధించిన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. నాణ్యత లేని వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ వినియోగదారులను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. ఈ దాడులు ప్రస్తుతం ఇంకా కొనసాగుతున్నాయి.

# ఏపీ మద్యం కేసు.. అవినాశ్‌రెడ్డిని సుదీర్ఘంగా విచారించిన సిట్

వైకాపా హయాంలో జరిగిన మద్యం కుంభకోణం కేసులో నిందితుడు ముప్పిడి అవినాశ్‌రెడ్డి (ఏ7) తొలి రోజు విచారణ ముగిసింది. దాదాపు 7 గంటలపాటు సిట్ అధికారులు అతడిని ప్రశ్నించారు. వైద్య పరీక్షల తర్వాత గుంటూరు జైలుకు తరలించారు. మంగళ, బుధవారం కూడా అవినాశ్‌ను సిట్ అధికారులు విచారించనున్నారు. నిందితుడి నుంచి కీలక సమాచారం రాబట్టాల్సి ఉందని.. ఐదు రోజులు కస్టడీకి ఇవ్వాలని గతంలో సిట్ అధికారులు ఏసీబీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ఇరుపక్షాల వాదనలు ముగియడంతో.. ఈ నెల 16, 17, 18 తేదీల్లో సిట్ అధికారులు కస్టడీకి తీసుకుని విచారించేందుకు ఇటీవల అనుమతించారు

# టెన్త్ పరీక్ష కేంద్రాల ఆకస్మిక తనిఖీ

**- మాస్ కాపీయింగ్ జరగకుండా,సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.**
**- సమస్యలు ఏమైనా ఉంటె 9491395377 కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయండి.**
**- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి.**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

జిల్లాలో పదవ పరీక్షలలో మాస్ కాపీయింగ్ జరగకుండా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పెదవేగిలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో సోమవారం పదవ తరగతి పరీక్షల నిర్వహణను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు 24 వేల 19 మంది విద్యార్థినీ విద్యార్థులు 133 పరీక్షా కేంద్రాలలో హాజరవుతున్నారన్నారు. ఈనెల 16వ తేదీ నుండి ఏప్రిల్,1వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షల నిర్వహణకు పటిష్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. ప్రతీ పరీక్షా కేంద్రాల హాల్స్ లో సిసి కెమెరాలతో నిఘా ఏర్పాటుచేయడం జరిగిందని, ఎక్కడైనా మాస్ కాపీయింగ్ జరిగితే సంబంధిత ఇన్విజిలేటర్ పై చర్యలు తీసుకుంటామని, ఎక్కడా మాస్ కాపీయింగ్ జరగకుండా ఇన్విజిలేటర్లు పర్యవేక్షించాలన్నారు. పరీక్షా కేంద్రాలలో సెల్ ఫోన్ లను ఎట్టిపరిస్థితులలోనూ అనుమతించవద్దన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో జిరాక్స్, ఇంటర్ నెట్ సెంటర్ల ను పరీక్ష ముగిసేవరకు ఆయా షాపులను మూసివుంచాలన్నారు. వేసవి దృష్ట్యా పరీక్షా కేంద్రాలలో త్రాగునీరు, పారిశుద్యం ఏర్పాట్లను పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జిల్లా కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని సమస్యలు ఏమైనా ఉంటె 9491395377 కంట్రోల్ రూమ్ కు ఫోన్ చేయాలన్నారు. అనంతరం పాఠశాలలోని సిసి కెమెరాల పర్యవేక్షణ విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వెంట డీఈఓ వెంకటలక్ష్మమ్మ, తహసీల్దార్, ఎంపిడిఓ తదితరులు పాల్గొన్నారు.

# పట్టాదారు పాస్ పుస్తకాలకు ఎవరూ డబ్బులు చెల్లించొద్దు

**- ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే అధికారులకు ఫిర్యాదు చేయండి.**
**- డబ్బులు డిమాండ్ చేసేవారు ఏ స్థాయి వారైనా కఠిన చర్యలు తప్పవు.**
**- పార్టీ కార్యక్రమాలకు ఎవరూ డబ్బులు ఇవ్వొద్దు...బ్రోకర్ల మాటలు నమ్మొద్దు.**
**- నూజివీడు నియోజకవర్గ ప్రజలకు మంత్రి పార్ధసారథి సూచన.**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధసారథి భూమి పట్టాల పంపిణీ పై కొంత మంది పైరవీలు చేస్తున్నారని పత్రికా ముఖంగా ఖండించారు.కొన్ని రోజులుగా ముసునూరు మండలంలో భూమి పట్టాలకు సంబంధించి కొంతమంది డబ్బులు తీసుకుంటున్నారని వార్తలు వస్తున్నాయన్న విషయంపై మంత్రి తీవ్రంగా స్పందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, భూమి పట్టాలు పూర్తిగా ప్రభుత్వ విధానాల ప్రకారం అర్హులైన పేద ప్రజలకు ఉచితంగా ఇవ్వబడుతున్నాయని తెలిపారు. అధికారులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు, ఎవరైనా వ్యక్తులు పట్టాలకు డబ్బులు తీసుకుంటున్నారని విషయం తమ దృష్టికి వస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు పార్టీ పరమైన చర్యలు కూడా తప్పవని హెచ్చరించారు.అలాగే నియోజకవర్గంలోని ఏ గ్రామంలో అయినా సరే మంత్రి కార్యక్రమాలు నిర్వహించేందుకు, ఇతర కారణాలతో ప్రజల నుండి డబ్బులు వసూలు చేయకూడదని స్పష్టం చేశారు. ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడితే వారిపై కూడా కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పేద ప్రజలు ఎవరూ కూడా ఇలాంటి బ్రోకర్ల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వవద్దని, ఎవరైనా డబ్బులు అడిగితే వెంటనే సంబంధిత అధికారులకు, మంత్రి క్యాంపు కార్యాలయానికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం పేద ప్రజలకు మంచి ఉద్దేశంతో భూమి పట్టాలు ఇస్తున్న నేపథ్యంలో కొంతమంది మధ్యవర్తులు (బ్రోకర్లు) డబ్బులు తీసుకోవడం చాలా తప్పు అని మంత్రి తీవ్రంగా ఖండించారు.ప్రజలకు న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎవరు తప్పు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేశారు.

# పబ్లిక్ గ్రీవెన్స్ కు భారీ స్పందన

**- తక్షణ పరిష్కారానికి ఆదేశాలిస్తున్న జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్.**



గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్

ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజల సమస్య ల పరిష్కారవేదికకు భారీ స్పందన లభించింది.ప్రజల యొక్క సమస్యలను త్వరితగతిన, పార దర్శకంగా పరిష్క రించడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఏఆర్ అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్. సూర్య చంద్రరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ జి ముని రాజా తో కలిసి ఫిర్యాదుదారుల నుండి నేరుగా అర్జీలను స్వీకరించారు..ఈ కార్యక్రమం పూర్తిగా పేపర్ లెస్ పద్ధతిలో, పారదర్శకమైన ఆన్‌లైన్ విధానంలో నిర్వహించారు.

ఈ రోజు మొత్తం 46 ఫిర్యాదులు అందాయని, వీటిలో ప్రధానంగా భూ వివాదాలు, కుటుంబ తగాదాలు,ఆర్థిక మోసాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా ఉన్నాయి. ఎస్పీ స్వయంగా ఫిర్యాదు దారులతో మాట్లాడి, వారి సమస్యలను విన్నారు. సదరు ఫిర్యాదులపై చట్టప్రకారం తక్షణమే విచారణ చేపట్టి, నివేదికలను సమర్పించాలని సంబంధిత అధికారు లకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలు తమ సమస్యల కోసం జిల్లా కార్యాలయానికి రావాల్సిన అవసరం లేకుండా మరిన్ని వెసులుబాటులను ఎస్పీ సూచించారు.డబ్బు, సమయం వృథా చేసుకోకుండా నేరుగా సమీపంలోని సబ్-డివిజన్ ,సర్కిల్ కార్యాలయాల్లో ఫిర్యాదు చేయవచ్చుని తెలిపారు.ఫిర్యాదులు చేయాలనుకునే వారు ఎవవనెశీయిఎ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌ను ఉపయోగించుకోవచ్చని,ప్రజలు చేసిన ఫిర్యాదుల స్థితిగతులను తెలుసు కోవడానికి 1100 టోల్-ఫ్రీ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని తెలిపారు.పబ్లిక్ గ్రీవెన్స్ కార్య క్రమమునకు వచ్చినా దూర ప్రాంతాల నుండి ఫిర్యాదుల కోసం పోలీస్ కార్యాలయానికి వచ్చిన ప్రజల కోసం శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ వారు ఉచిత భోజన సదుపాయం కల్పించారు.

# పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైజ్ అని నామకరణం

గాయత్రి వార్తలు ఏలూరు జిల్లా ఇంచార్జ్ బి ప్రభాకర్



తెలుగువారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచే విధంగా వారి ఆత్మగౌరవానికి చిహ్నాముగా అమరావతిలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసే 58 అడుగుల ఎత్తైన పొట్టి శ్రీరాములు విగ్రహానికి స్టాచ్యూ ఆఫ్ సాక్రిఫైజ్ అని నామకరణం చేయటం చారత్రాత్మక ఘట్టమని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ పేర్కొన్నారు.58 రోజులపాటు ఆమరణ దీక్ష చేసి రాష్ట్రాన్ని సాధించిన పొట్టి శ్రీరాములు త్యాగానికి గుర్తుగా రాష్ట్రంలో చిరస్థాయిగా గుర్తుండేలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం అభినందనీయమని ఎమ్మెల్యే రోషన్ కుమార్ తో పాటు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు కొనియాడారు అమర జీవి పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతి ఒక్కరు జీవితాంతం గుర్తు పెట్టుకోవాలని ఆయనను ఆదర్శంగా తీసుకొని భావితరాలు ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి ఉత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.అమరావతిలో విగ్రహ ఆవిష్కరణ నేరుగా పట్టణంలో ప్రజలందరూ వీక్షించేలా స్క్రీన్ ఏర్పాటు కార్యక్రమాన్ని తిలకించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో అంగరంగ వైభవంగా వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం

గాయత్రి వార్తలు

లో అంగరంగ వైభవంగా వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం నిర్వహించారు. మహిళల నైవేద్యాలతో యాదవుల సాంప్రదాయ కళలు తప్పిడి గుళ్ళు ఆట ద్వారా పలు గ్రామాల నుంచి హాజరైన కళాకారులు అత్యంత వైభవంగా అమ్మవారికి నీరాజనాలు పలికారు. జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, మండల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, నియోజవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వేములకొండ జోగారావు తదితరులు సంబరానికి హాజరయ్యారు. వారికి పూలదండలతో స్వాగతం పలికిన ఆలయ కమిటీ పెద్దలు వైభోగుల, పెద్ద గొల్ల అప్పారావు, వైబోగుల నారాయణమూర్తి, వైభోగుల వీరపండు, వైభోగుల సత్తిబాబు, వైబోగుల



గంగరాజు ఈ సందర్భంగా శ్రీ గంగమ్మ అమ్మవారి ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ జగ్గంపేట కాకినాడ రోడ్ లో గల కో-ఆపరేటివ్ బ్యాంక్ పక్కన పెద్ద గొల్ల గారి వీధి లో వైభోగుల వారి ఆడపడుచు శ్రీ గంగమ్మ తల్లి గావు సంబరం మార్చి 15వ తేదీ ఆదివారం నుండి మార్చి 16వ తేదీ సోమవారం వరకు ఘనంగా నిర్వహించుకున్నమని మా సాంప్రదాయ ఆట తప్పిడి గుళ్ళు తో గంగమ్మ తల్లికి నీరాజన లు అందించామని ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి ఈ ప్రాంత రైతులందరూ సుభిక్షంగా పంటలు పండించుకోవాలని అమ్మవారిని పూజించామని 80 మేకపోతులను నైవేద్యంగా పెట్టి సుమారు 7000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యావన్మంది భక్తులు కూడా విచ్చేసి ఆ గంగమ్మ అమ్మ వారి తీర్థప్రసాదాలు స్వీకరించి ధరించవలసిందిగా కోరుచున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ వైభోగుల కొండబాబు యాదవ్, వైభోగుల శ్రీనివాస యాదవ్ జగ్గంపేట శ్రీకృష్ణ యాదవ్ సంఘం అధ్యక్షులు మొరుకుర్తి రాజు యాదవ్, వైభోగుల వీరపండు, వైభోగుల సతీష్, వైభోగుల వీరబాబు అధిక సంఖ్యలో యాదవ్ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

# ఈనెల 19న పంచాంగ శ్రావణం

గాయత్రి వార్తలు

ఉగాది పర్వదినం పురస్కరించుకుని ఈనెల 19 సాయంత్రం ఐదు గంటల నుండి స్థానిక చల్లా వారి కల్యాణంలో బ్రాహ్మణ సేవా సంఘం వారిచే పంచాంగ శ్రవణం కార్యక్రమం ఉంటుందని సంఘ అధ్యక్షులు చింతలపూడి చిట్టి సత్తిరాజు తెలిపారు. స్థానిక రామారావు పేట లో ఉన్న వై పద్మనాభ స్వామి ఆప్సెట్ ప్రింటర్లో ఆయన మాట్లాడుతూ, పంచాంగ సంకలన కర్త, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, జ్యోతిష్య విశారద,సువర్ణ కంకణ దారి బ్రహ్మశ్రీ ఆకొండి శ్రీ వెంకట సూర్యనారాయణమూర్తి వారిచే శ్రీ పరాభవ నామ సంవత్సర పంచాంగ శ్రావణం ఉంటుందని సత్తిరాజు తెలిపారు. అదేవిధంగా నగరములో ఉన్న బ్రాహ్మణ ప్రముఖులకు సన్మాన కార్యక్రమం ఉంటుందని అధ్యక్షులు తెలిపారు. ఈ కార్యక్రమానికి నగర బ్రాహ్మణులు రావాలని విజ్ఞప్తి చేశారు.

# బిజెపి పార్టీ పల్నాడు జిల్లా మైనార్టీ మోర్చా నాయకులు అమ్మ జిలాని ఆధ్వర్యంలో అన్నదానం



గాయత్రి వార్తలు

ఈరోజు పల్నాడు జిల్లా నరసరావుపేటలో భారతీయ జనతా పార్టీ మైనార్టీ మోర్చా నాయకులు అమ్మ జిలాని ఆధ్వర్యంలో పేటలో ఉన్న దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. గత 10 సంవత్సరాలుగా ఈ సేవా కార్యక్రమాలు పేదలకు మరియు వికలాంగులకు భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని చేపడుతూనే ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర కాపు సంఘం నేత శ్రీ శీతాలపు. వాసు , ప్రముఖ న్యాయవాది గోదా రమేష్ కుమార్ . మైనార్టీ నాయకులు షేక్ వలి మేస్త్రి, షేక్ ధరియావలి, షేక్. సుభాని ఎస్. మధుమోహన్ , పి. పవన్ కుమార్ , మరియు దివ్యాంగ సోదరులు, మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది ..

# గొల్లలగుంటలోరైతన్నా మీకోసం వారోత్సవాల ప్రారంభించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

గాయత్రి వార్తలు

వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తూ, ప్రతి రైతుకు ఆర్థిక అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకోసం ప్రత్యేకంగా రూపొందించిన పంచ సూత్రాలను "రైతన్నా, మీకోసం" కార్యక్రమం ద్వారా రైతులకు చేరువ చేస్తున్నట్లు కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట గ్రామంలో సోమవారం జరిగిన "రైతన్నా...మీకోసం" కార్యక్రమంలో ముఖ్య అతిథుగా పాల్గొన్నారు. వ్యవసాయ శాఖ ఏడి గరిమెళ్ల శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి ఎస్ నరసింహం, ఉద్యాన అధికారిని శ్రీవల్లి తో కలిసి గ్రామంలోని పలువురు రైతుల ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న రైతు సంక్షేమ కార్యక్రమాలను, రైతన్న మీకోసం కార్యక్రమం విశిష్టతను, ఇప్పుడు పీఎం కిసాన్ 2000 రూపాయలు అన్నదాత సుఖీభవ 4000 రూపాయలు సొమ్ముని అందజేయడం జరిగింది అని ప్రభుత్వం రూపొందించిన పంచ సూత్రాల ప్రాముఖ్యతను స్వయంగా వివరించారు..కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అమలు చేస్తున్న పలు పథకాలను వివరించడంతోపాటు స్వయంగా వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద మూడు విడతల వారీగా రైతులకు డబ్బులు అందాయా లేదా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలను కూడా తెలుసుకుంటూ, రైతు సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ ఆరువేల రూపాయల సహాయం వల్ల కోతల జరుగుతున్న ఈ సమయంలో పంట పనులకు ఈ సొమ్ము ఎంతోఉపయోగపడుతుందని రైతులు సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జీను మణిబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి,



పాండ్రంగి రాంబాబు, రాయి సాయి, మండపాక అప్పన్న దొర, చింతాకులఈశ్వరరావు, రాయుడు గోవిందు, తిరుమల రాజు మురళి రాజు, దంగేటి జగన్నాథం, కులుకులూరి కృష్ణంరాజు, చిత్రపు బాబు, కలిదిండి శేఖర్ రాజు, వైభోగుల రామకృష్ణుడు, గొల్లవిల్లి రాంబాబు, రాయుడు రామకృష్ణ, రేగుళ్ల రమణ, గంజా శివన్నారాయణ అధిక సంఖ్యలో రైతులు మహిళలు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, రోడ్లకు ప్రాధాన్యం

**- యండగండిలో రూ.58.70 లక్షల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**- మంత్రి సుభాష్ చొరవతో గ్రామాల్లో మౌలిక సదుపాయాలు**

గాయత్రి వార్తలు

ప్రజల కనీస అవసరాలైన విద్య, వైద్యం, రోడ్లు వంటి మౌలిక సదుపాయాల కల్పనకు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అలుపెరగని కృషి చేస్తున్నారని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అన్నారు. మండల పరిధిలోని యండగండి లో సోమవారం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గ్రామంలో రూ.36 లక్షల వ్యయంతో నిర్మించనున్న



హెల్త్ క్లినిక్‌కు శంకుస్థాపన చేశారు. అలాగే అదే గ్రామంలో రూ.22.70 లక్షల వ్యయంతో నిర్మించిన ఐదు ఇంటర్నల్ రోడ్లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం గ్రామ స్థాయిలో ఆరోగ్య సదుపాయాలను విస్తరిస్తోందన్నారు. అలాగే గ్రామాల్లో రహదారులు, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. సోమవారం ఒక్కరోజే రూ.58.70 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంపన నాగమణి, పామర్రు పి హెచ్ సి వైద్యులు డాక్టర్ హర్షిత పోలిశెట్టి, డాక్టర్ పి. విష్ణువర్ధన్, చౌదరి, కూటమి పార్టీ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతన్న మీకోసం వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా వాసంశెట్టి సత్యం పలువురు రైతులను నేరుగా కలిసి పంచ సూత్రాలపై అవగాహన కల్పించారు.

# అధికారులు ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**- అదనపు కమిషనర్ కేటీ సుధాకర్**



గాయత్రి వార్తలు

పిజిఆర్ఎస్ కార్యక్రమంలో వచ్చిన ప్రజా అర్జీలను వేగవంతంగా పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ ఆదేశించారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి జి ఆర్ ఎస్) కార్యక్రమం సోమవారం కూడా నగర పాలక సంస్థ కార్యాలయంలో యథావిధిగా జరిగింది. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ కె.టి. సుధాకర్ పాల్గొని స్వయంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు.డ్రైనేజీ సమస్యలు, వీధిలైట్లు, అక్రమ నిర్మాణాల తొలగింపు వంటి వివిధ అంశాలపై ప్రజలు తమ సమస్యలను తెలియజేశారు. మొత్తం 20 అర్జీలు అందగా, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత విభాగాధికారులకు అదనపు కమిషనర్ సూచించారు.అంతకుముందు నిర్వహించిన "డయల్ యువర్ కమిషనర్" కార్యక్రమంలో ఒకరు ఫోన్ ద్వారా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ కార్యక్రమంలో , హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పృధ్వీచరణ్, టిపిఆర్వో శైలజ, , డిసిపి కె వి కృష్ణారావు,ఈ ఈ కనకారావు , సచివాలయ ఉద్యోగులుతదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆంధ్ర జాతి ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు - డా. కామినేని శ్రీనివాస్

గాయత్రి వార్తలు

భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి, తుది శ్వాస వరకు ఆంధ్ర జాతి ఐక్యత కోసం పోరాడిన మహనీయుడు శ్రీ పొట్టి శ్రీరాములు అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రజా హామీల కమిటీ చైర్మన్, మాజీ మంత్రివర్యులు, ప్రస్తుత శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ అన్నారు. ఏలూరు జిల్లా, కైకలూరు పట్టణంలో గాంధీ బొమ్మ సెంటర్ వద్ద ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అలాగే మన తెలుగువారి ఆత్మగౌరవం కోసం 58 రోజులు అమరణ నిరాహార దీక్ష చేసి మనకు మన ఆంధ్ర రాష్ట్రానికి అందించిన ఆ ఘనుడికి మనం ఎంత చేసిన తక్కువే అన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విటల్ రావు, రాష్ట్ర ప్రభుత్వ ఆర్యవైశ్య వెల్ఫేర్ డవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్





పైడిమర్రి జయ శ్యామల మాల్యాద్రి, రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వహక కార్యదర్శి పూల రామచంద్రరావు (రాజి),జిల్లా టిడిపి వాణిజ్య విభాగం అధ్యక్షులు కోట కోటిలింగం బాబు (కె.కె.బాబు),మండల టిడిపి అధ్యక్షులు పి.రాధాకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు వీరా బత్తిన సుధ, జనసేన నాయకులు కొల్లి వరప్రసాద్ (బాబి),వీర మహిళ తోట లక్ష్మి, మాజీ ఎంపీటీసీ పైడిమర్రి రాధాకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు పడమట వాసు, ప్రధాన కార్యదర్శి రసూల్ ఖాన్, తామరకొల్లు నీటి సంఘం అధ్యక్షులు గంగుల ఏసురాజు, లక్కింశెట్టి మోహన్, నియోజకవర్గ టిడిపి ఎస్.సీ.సెల్ ప్రధాన కార్యదర్శి ఈదా వెంకటస్వామి, బంకపల్లి భాస్కర్ రావు, యమ్.డీ. ఉస్మాన్, గ్రామపంచాయతీ వార్డు సభ్యులు సమతం శ్రీనివాస్, వేములపల్లి కారుణ్య, దైత గుంజ రామస్వామి, అద్దెపల్లి బ్రహ్మాజీ,

# ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి వేడుకలు

గాయత్రి వార్తలు





కదిరి (శ్రీ సత్యసాయి జిల్లా ) కదిరి పట్టణం టవర్ క్లాక్ దగ్గర ఉన్న పొట్టిశ్రీరాములు విగ్రహానికి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పూలమాలలు వేసి భారతదేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి పొట్టి శ్రీరాములు బలిదానమే బాటలు వేసింది అన్నారు . అటువంటి ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఆయన త్యాగానికి గురుతుగా పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా "స్టాట్యూ ఆఫ్ సాక్రిఫైస్" పేరిట కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 58 అడుగుల భారీ విగ్రహం ఏర్పాటు చేయడం, వారి పోరాట పటిమకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వి వి ఎస్ శర్మ ,ఆర్య వైశ్యం సంఘం మరియు అనుబంధ సంఘాల సమాఖ్య కదిరి ,టీడీపి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పంతంగి సత్యం మృతి

గాయత్రి వార్తలు

మండపేట రూరల్ మండలం ఏడిద సీతానగరం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు పంతంగి సత్యం సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన వయస్సు 86 సంవత్సరాలు.ఆయనకు ఇద్దరు కుమార్తెలు. రెండవ కుమార్తె అనిత భర్త న్యాయవాది,వైసిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు టి. వి. గోవిందరావు. సత్యం వల్లూరు, పాలెపులంక, ఏడిద సీతానగరం, పేరూరులంక తోట లో ఉపాధ్యాయునిగా పని చేసారు. ఏడిద రథం గుడివద్ద ఉన్న పాఠశాలలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేసి జూన్ 2000న పదవీ విరమణ చేసారు. పంచాయితీరాజ్ టీచర్స్ యూనియన్ మండపేట మండల అధ్యక్షులుగా, తూగో జిల్లా కార్యదర్శిగా పని చేసారు. పంతంగి సత్యం మృతిపట్ల ఏడిద సీతానగరం సర్పంచ్ వరదా చక్రవర్తి తమ సంతాపాన్ని వ్యక్తం చేసారు.




***GAYATHRI VARTHALU Publisher, Editor and Owned by Maddineni Nageswara Rao,*** SVN Colony, Guntur, Andhra Pradesh - 522006. PRGI Reg No - APTEL/25/A1201 .. Cell No - 7386045673 ..... Printed At SUNDAY PRINTING PRESS, SVN Colony, Guntur, Andhra Pradesh - 522006 ..Cell No - 7386045673.